క్లుప్తంగా

పోలీస్ కళాబృందాన్ని కొనసాగించాలి

వీణవంక: కరీంనగర్ పోలీస్ కళాబృందాన్ని పునఃప్రారంభించాలని తెలంగాణ ముదిరాజ్ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు, గాయకుడు గోనెల సమ్మయ్య అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో మాట్లాడారు. 24ఏళ్ల క్రితం అప్పటి ఎస్పీ ప్రవీణ్‌కుమార్, ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందాన్ని ఏర్పాటు చేశారని, గ్రామాలలో తిరిగుతూ సమాజంలో జరుగుతున్న చెడు సంఘటనలపై కళాబృందం సభ్యులు వివరించే వారని అయితే గత కొద్ది రోజుల క్రితం కళాబృందాన్ని నిలిపివేశారని సీపీ చొరవ తీసుకొని కొనసాగించాలని కోరారు.

బియ్యం అందజేత

వీణవంక: మండలంలోని వల్బాపూర్ గ్రామానికి చెందిన మౌనిక ఇటీవల మృతిచెందగా హుజూరాబాద్ నియోజకవర్గ ట్రస్ట్ చైర్మన్ నారాయణదాసు కార్తిక్ పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని 50 కిలోల బియ్యంను అందించారు. వెంట జంపాల రితేశ్, తుముల శ్రావణ్, సారయ్య, రాజు, అనిల్, శ్రీనివాస్, అచ్యుత్ తదితరులున్నారు.

మహిళ అదృశ్యం

జమ్మికుంట: పట్టణంలో వివాహిత అదృశ్యం కాగా ఆదివారం కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట టౌన్ ఎస్ఐ రాజేశ్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని విఠల్‌నగర్‌కు చెందిన అంబాల రమ్య జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి శుక్రవారం వైద్య పరీక్షల కోసం వచ్చింది. రెండు రోజులు గడిచినా ఇంటికి రాకపోవడంతో భర్త అంబాల అన్వేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాజేశ్ తెలిపారు.

పరామర్శ

వీణవంక: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాలను ట్యూరిటో సీఈవో పాడి ఉదయానందన్‌రెడ్డి పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థికసాయం అందించారు. వెంట మాజీ జెడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, మదుగూరి సమ్మిరెడ్డి, సమిండ్ల ప్రకాశ్, మేకల ఎల్లారెడ్డి, తాళ్లపల్లి కుమారస్వామి, మంతెన శ్రీదర్, దాసారపు లోకేశ్, చందు, అశోక్, తోట్ల రాకేశ్, మదు, రాజ్‌కుమార్, ధన్‌రాజ్, హరీశ్, పస్తం కుమార్ తదితరులు ఉన్నారు.

బీమాచెక్కు అందజేత

సైదాపూర్: మండలంలోని సైదాపూర్ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు ఇల్లందుల వెంకటేశ్ ఇటీవల మృతిచెందగా నామినీ శ్రీలేఖకు రూ.70 వేల బీమాచెక్కును పొదుపు సమితి అధ్యక్షుడు పైడిపల్లి రవిందర్ ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో సమితి పర్యవేక్షకుడు కిషోర్, సభ్యులు రమేశ్, పర్శరాములు, శ్రీధర్, శ్రీకాంత్, శ్రీనివాస్,కార్తీక్, గణకుడు రామకృష్ణ ఉన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న శివపరమేశ్వర యూత్ సభ్యులు

తిమ్మాపూర్: మండలంలోని పర్లపల్లి గ్రామానికి చెందిన రెడ్డి రజిత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆమె కుటుంబానికి గ్రామానికి చెందిన శివ పరమేశ్వర యూత్ సభ్యులు ఆదివారం రూ.13 వేలు అందించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి సంఘం తరపున అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో శివ పరమేశ్వర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

తిమ్మాపూర్: నిరుద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సోమవారం సచివాలయం ముట్టడికి నిరుద్యోగ యువత పిలుపునిచ్చింది. ఈ మేరకు బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి సుదగోని సదయ్య గౌడ్, యూత్ నాయకుడు దరిపెల్లి వేణులను ఎల్ఎండీ పోలీసులు ఆదివారం సాయంత్రం ముందస్తుగా అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని అన్నారు.

నియామకం

కరీంనగర్‌కల్చరల్: ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ ఆఫ్ ఇండియా సౌత్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీగా కరీంనగర్‌కు చెందిన డాక్టర్ పొన్నం రవిచంద్ర ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎఫ్ఎఫ్ఎస్ఎస్ఆర్ కార్యదర్శి డీఎస్ఎస్ ప్రశాశ్ ప్రకటించారు. ఈమేరకు ఆదివారం బెంగుళూరు సుచిత్ర ఫిల్మ్ సొసైటీలో జరిగిన వార్షిక సమావేశంలో రవిచంద్రకు నియామక పత్రాన్ని అందజేశారు. కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షుడిగా ఉన్న రవిచంద్ర ఎంపికపై కపిసా కార్యదర్శి కె.లక్ష్మీగౌతమ్, హెచ్.రమేశ్ బా బు, పీవీ రామ్మోహన్నాయుడు, పీఎస్ రవీంద్ర, మాడిశెట్టి గోపాల్, గాజోజు నాగభూషణం, కందుకూరి అంజయ్య, నంది శ్రీనివాస్, గాజుల రవీందర్, కేఎస్ అనంతాచార్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మోడల్ స్కూల్.. సమస్యలు ఫుల్

- పునాదుల్లోనే ప్రహరీ
- లక్షలు కాజేసిన కాంట్రాక్టర్
- వరదలొస్తే జల దిగ్బంధం, స్కూల్‌కు సెలవే
- మౌలిక వసతుల్లేవు, ఆక్రమణకు గురవుతున్న మైదానం
- అధికారులు, పాలకుల పర్యవేక్షణ కరువు



జలదిగ్బంధంలో ఆదర్శ పాఠశాల(ఫైల్)

సైదాపూర్: ప్రభుత్వం సమున్నత ఆశయంతో విద్యాభివృద్ధికి ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాల ఆహ్లాదకర వాతావరణంలో ఉండాల్సింది. కానీ ఎప్పుడు వరద ముప్పు వాటిల్లుతుందోననే భయం విద్యార్థులు, ఉపాధ్యాయులను వెంటాడుతూనే ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2013లో మోడల్ స్కూల్‌కు మండల కేంద్రంలో స్థలం కేటాయింపు కుదరలేదు. దీంతో సోమారం శివారులో సైదాపూర్-మొలంగూర్ రోడ్ పక్కన ప్రభుత్వ భూమిలో భవనం అసంపూర్తి నిర్మించారు. మౌలిక వసతుల లేకపోగా భారీ వర్షాలకు వరద ప్రవాహంతో పాఠశాలకు ప్రమాదం పొంచి ఉంది. పాలకులు, అధికారులు సమస్యను పరిష్కరించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.స్కూల్‌కుపై భాగంలో మూడు వాగులు కలిసే ప్రాంతంలో ఉండటంతో ముంపునకు గురవుతోంది. తేలికపాటి వర్షాలుపడితే సెలవు ప్రకటిస్తున్నారు. ముందు చూపు లేకుండా వాగులు కలిసే చోట భవన నిర్మాణం చేశారు కానీ వరద ముప్పు వాటిల్లకుండా చర్యలు మరిచారు. నిర్మాణం జరుగుతున్నప్పుడే వరద ప్రవాహానికి ఒరిస్సాకు చెందిన కూలీలు భవనంలోనే చిక్కుకున్నారు. రెవెన్యూ, పోలీసు సిబ్బంది అప్రమత్తమై కూలీలను రక్షించారు. అదే పరిస్థితి పునరావృతం అవుతోంది.పైన చెరువులు నిండితే నిరంతరం వాగులు పొర్లుతాయి.

అన్నీ సమస్యలే

పాఠశాలలో 6 వందల మంది విద్యార్థులున్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణ వసతి లేదు. ఆరుబయట వంటలు చేస్తున్నారు. తాగునీటి సౌకర్యం లేదు, సరిపోను మూత్రశాలలు లేక ఇబ్బందులు పడుతున్నారు. స్కూల్ చుట్టూ వాగులు, ముళ్లపొదలున్నాయి. విషపురుగులు, పాములు తరగతి గదుల్లోకి ప్రవేశిస్తున్నాయి. అవి రాకుండా ఉండాలంటే చుట్టూ గోడ నిర్మించాలి. మరోవైపు మద్యం ప్రియులకు స్కూల్ అడ్డాగా మారింది. సమస్యలపై ఉన్నతాధికారులకు ఎన్నోసార్లు విన్నవించినా ఫలితం లేదని ప్రిన్సిపాల్ ఫర్హానా అన్నారు. ప్రహరీ నిర్మాణానికి ఏడేండ్ల క్రితం రూ.79 లక్షలు నిధులు మంజూరయ్యాయి. అప్పటి అధికార పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిధి కాంట్రాక్ట్ అవతారమెత్తి ఏడాదిలో మూడు వైపులా కందకం తీసి అడుగున కంకర బెడ్ వేసి పనులు ఆపేశాడు. వరదతో కందకం కూడుకుపోగా మళ్లీ మట్టి తీసి బిల్లు కాజేశాడు. వరదలతో ప్రమాదం పొంచి ఉందని ఉపాధ్యాయులు ఉన్నతాధికారులకు ఎన్నో సార్లు మొరపెట్టుకున్నారు, విద్యార్థులు సోమారం చౌరస్తాలో ధర్నాలు చేశారు. పాఠశాల మైదానం ఆక్రమణకు గురవుతోంది. స్కూల్ ఎదురుగా శ్మశాన వాటిక, డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. చివరకు తెలంగాణ గ్రామీణ క్రీడాప్రాంగణం పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసి పిల్లలు ఆడుకోవడానికి మైదానం లేకుండా చేశారు.



ఆరుబయట మధ్యాహ్న భోజనం వండుతున్న నిర్వాహకులు

సమస్యలు పరిష్కరించాలి

పాలకులు,అధికారులు సోమారం ఆదర్శ పాఠశాలపై దృష్టి సారిస్తే జిల్లాలో ఆదర్శ పాఠశాలలకే ఆదర్శంగా నిలచే అవకాశాలున్నాయి. చుట్టూ హద్దులు నిర్ణయించి ప్రహరీ నిర్మించాలి, వరద పాఠశాల వెనుక నుంచి వెళ్లేలా చర్యలు తీసుకోవాలి, మైదానాన్ని లెవలింగ్ చేయాలి, ప్రహరీ చుట్టూ మొక్కలు నాటాలి. పాలకులు, ఉన్నతాధికారులు దృష్టి సారించి పనులు పూర్తి చేయాలి. వసతి గృహం, పాఠశాలకు ఫుల్‌టైం సెక్యూరిటీ గార్డును నియమించాలి. మధ్యాహ్న భో జనం వంటగదిని విస్తరించాలి. సంబంధిత అధి కారులు సందర్శించి సమస్యలు పరిష్కరించాలి.

– అమరగొండ కొమురయ్య, మాజీ వార్డు సభ్యుడు, బూడిదపల్లి

20 వరకు యూత్ కాంగ్రెస్ నామినేషన్లు



మాట్లాడుతున్న నీలేష్‌మోహాడ్

కరీంనగర్ కార్పొరేషన్: యువజన కాంగ్రెస్ పదవుల కోసం పోటీపడే నాయకులు ఈనెల 20వ తేదీ వరకు నామినేషన్‌లు వేయవచ్చని యూత్ కాంగ్రెస్ నేత, ఎన్నికల అధికారి నీలేష్‌మోహాడ్ తెలిపారు. ఆదివారం నగరంలోని డీసీసీ కార్యాలయంలో జరిగిన యువజన కాంగ్రెస్ సమీక్షా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 18– 35 సంవత్సరాల వయస్సులోపు ఉన్న వాళ్లే ఈ ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి పోటీపడే నాయకులు కనీసం ఏడాది పాటు పార్టీలో పనిచేసి, కార్యక్రమాల్లో పాల్గొని ఉండాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం, మండల స్థాయి అధ్యక్ష పదవులకు సైతం నామినేషన్ల స్వీకరణ ఆన్‌లైన్ ద్వారా జరుగుతుందని తెలిపారు. ఈ నామినేషన్ల ప్రక్రియ ఈనెల 11వ తేదీన ప్రారంభమైందని, 20వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. అలాగే ఆగస్టు 5వ తేదీ నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు సభ్యత్వ నమోదు ప్రక్రియ ఉంటుందన్నారు. మండల, నియోజకవర్గ స్థాయి యువత పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదులో పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎండీ అబ్దుల్ రెహమాన్, సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ మహ్మద్ అమీర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మునిగంటి అనిల్, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, అనిల్ ముదిరాజ్, శ్రావణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలి



లంబాడిపల్లి గ్రామంలో సీపీఐ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కౌన్సిల్ సభ్యుడు స్వామి

చిగురుమామిడి: పేద, మధ్య తరగతి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారి వెంట ఉండేది సీపీఐ మాత్రమే పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు అందె స్వామి అన్నారు. మండలంలోని లంబాడిపల్లి గ్రామంలో ఆదివారం సీపీఐ గ్రామశాఖ సమావేశంలో మాట్లాడారు. సీపీఐకి వందేళ్ల చరిత్ర ఉందని, ఎన్నో పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించిన ఘనచరిత్ర ఉందన్నారు. జాతీయ ఉపాధిహామీ పథకం సీపీఐ పోరాటాల వల్లే వచ్చిందని, సమాచార హక్కు, భూసంస్కరణల చట్టం, నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర సీపీఐకి ఉందన్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అండగా ఉండాలని, ప్రజలతో మమేకమై పోరాడితే విజయం మనవెంటే ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామశాఖ కమిటీని మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామశాఖ కార్యదర్శిగా కయ్యం తిరుపతి, సహాయకార్యదర్శిగా అనుమాసుల మల్లారెడ్డి, కోశాధికారిగా సందబోయిన కనుకయ్య, అనుబంధ సంఘాలకు బాధ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మి, మాజీ సర్పంచ్ నాగెల్లి వకుళ, ముద్రకోల రాజయ్య పలువురు పాల్గొన్నారు.

ఘనంగా మైసమ్మ తల్లికి పూజలు



మొక్కులు చెల్లిస్తున్న ట్యాక్సీ డ్రైవర్లు, ఓనర్లు

జమ్మికుంట: హుజూరాబాద్ రోడ్డులోని మైసమ్మ గుడి వద్ద పట్టణంలోని ట్యాక్సీ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢ మాసం మొదటి ఆదివారం కావడంతో మొక్కులు చెల్లించుకున్నామని తెలిపారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చల్లగా చూడాలని మైసమ్మతల్లిని వేడుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు యాంసాని శంకరయ్య, వైస్‌ప్రెసిడెంట్ మాచర్ల వినయ్, కార్యదర్శి జంగిలి సుధాకర్, సహాయ కార్యదర్శి ఎండీ రఫీక్, ఓనర్స్ బైరి సత్యనారాయణ, రచ్చ రవికృష్ణ, హోటల్ రవి, ఎండీ సలీం, అక్బర్, డాన్ శీను, బాట శీను, మల్యాల తిరుపతి, చెల్పూర్ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి కాంగ్రెస్ పెద్దపీట



చిగురుమామిడిలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కంది తిరుపతిరెడ్డి

చిగురుమామిడి: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్యం, వ్యవసాయానికి పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలో ఆదివారం పార్టీ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎం సహాయనిధి పథకాన్ని ప్రారంభించి వేలాది మంది ప్రాణాలను కాపాడారని, పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనసాగించడం సంతోషించదగిన విషయమన్నారు. శనివారం సీఎం సహాయనిధి పథకం కింద మంజూరైన చెక్కులు పంపిణీ చేయగా మిగిలిన గ్రామాల్లో ఆదివారం పంపిణీ చేశామన్నారు. సమావేశంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్, జిల్లా అధికార ప్రతినిధులు సత్యనారాయణరెడ్డి, ప్రవీణ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ రవీందర్, మండల ఉపాధ్యక్షుడు నరేందర్‌సింగ్, బీసీసెల్ మండలశాఖ అధ్యక్షుడు సంపత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విభజన రాజకీయాలకు కాలం చెల్లింది

కరీంనగర్: దేశాన్ని, ప్రజల్ని మతం ప్రాతిపదికగా విభజించి ఓట్లు దండుకొని అధికారంలోకి రావాలన్న నీచమైన రాజకీయాలు ఇక చెల్లవని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జోనల్ ప్రధాన కార్యదర్శి టీవీఎస్ఎస్ రవీంద్రనాథ్ అన్నారు. ఎల్ఐసీలోని అతిపెద్ద యూనియన్ ఏఐఐఈఏ కరీంనగర్ డివిజన్, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ 28వ మహాసభలను ఆదివారం నగరంలోని పద్మనాయక కల్యాణ మండపంలో ప్రారంభించి మాట్లాడారు. అట్టడుగు స్థాయికి దిగజారేలా ఒక ప్రధానమంత్రి ప్రజలను ఆకర్షించడానికి మతాన్ని ఒక కీలకమైన అంశంగా తన ఉపన్యాసాల్లో ప్రస్తావిస్తూ ప్రజలను అవమానపరిచేలా వ్యవహరించడం వివాదాస్పదమైందన్నారు. ప్రజలు ఏ విభజన రాజకీయాలకు తావివ్వకుండా 400 సీట్లను ఆశించిన బీజేపీకి భంగపాటు కలిగించేలా 240 సీట్లకు పరిమితం చేశారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఇది గొప్ప మార్పుకు సంకేతంగా భావించాలని అన్నారు. అతిథులుగా యూనియన్ జోనల్ అధ్యక్షుడు సతీష్, సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య, కోశాధికారి శ్రీనివాసన్, సికింద్రాబాద్ డివిజనల్ ప్రధాన కార్యదర్శి రఘు హాజరై ప్రసంగించారు. యూనియన్ నాయకులు సత్యనారాయణ, వాసుదేవారెడ్డి, రాజయ్య, వాసుదేవారెడ్డి, రమేశ్, దామోదర్, సత్తయ్య, బుచ్చయ్య, లక్ష్మీకాంతం, పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఐసీఈయు కరీంనగర్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏ.రా మ్మోహన్‌రావు, ఉపాధ్యక్షురాలిగా డి.సూర్యకళ, ప్రధాన కార్యదర్శిగా వి.వామన్‌రావు, సంయుక్త కార్యదర్శులుగా పి.బసవేశ్వర్, సి.అనుపమ, ఆర్.రాజేశం, కోశాధికారి ఎం.శ్రీలతలు ఎన్నికయ్యారు.



గడ్డి మొక్కలతో నిండిన కాలువ

మానకొండూర్: మండలంలోని చెంజర్ల గ్రామ శివారు ఎంఎంఆర్ ఉపకాలువ గడ్డిజాతి మొక్కలతో నిండిపోయింది. కాలువ పరిధిలో మండలంలోని నిజాయితీగూడెం, పెద్దూరుపల్లి, చెంజర్ల, ఖాదర్ గూడెం గ్రామాలకు చెందిన వ్యవసాయభూము లున్నాయి. ఉపకాలువ ద్వారా వచ్చే సాగునీటిపై ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తుంటారు. కాలువలో గడ్డిజాతి మొక్కలు పెరగడంతో సాగునీరు కిందికి వెళ్లే అవకాశం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే వర్షాలు లేక సాగు ఆలస్యమైందని రైతులు వాపోతున్నారు. కాలువలో పెరిగిన గడ్డిజాతి మొక్కలను తొలగించాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



తిమ్మాపూర్: మండలంలోని పోరండ్ల గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు ఇంటికో బోనంతో పోతురాజు విన్యాసాలు, డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. గ్రామదేవతకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆషాఢ మాసంలో ఏటా పోచమ్మ బోనాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలు, పాడిపంటలతో ఆనందంగా ఉండాలని గ్రామదేవతను వేడుకున్నారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు మల్లారెడ్డి, కార్యదర్శి రెడ్డి అంజిరెడ్డి, సంఘ ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు చింతల లక్ష్మారెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, రెడ్డి గోపాల్‌రెడ్డి, రజిత పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన లారీ

కరీంనగర్‌రూరల్: రాజీవ్ రహదారిపై కారును వెనుకనుంచి ఓ లారీ ఢీకొట్టిన సంఘటన దుర్శేడ్ స్టేజీ వద్ద ఆదివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం పెద్దపల్లి నుంచి కరీంనగర్ వస్తున్న కారుకు దుర్శేడ్ స్టేజీ వద్ద ఆటో అడ్డుగా రావడంతో డ్రైవర్ కారును కుడివైపు తిప్పగా వెనుక నుంచి వేగంగా వస్తున్న లారీ కారును బలంగా ఢీకొట్టింది. కారు ముందు, వెనుకభాగం పూర్తిగా ధ్వంసమైంది. కారు డ్రైవర్‌కు స్వల్పగాయాలు కాగా బ్లూకోల్ట్స్ పోలీసులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఉచిత వైద్యశిబిరం

కరీంనగర్ టౌన్: నగరంలోని సప్తగిరికాలనీలో గల విజేత నివాస్ అపార్ట్‌మెంట్‌లో ఆదివారం మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 100 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఎకో తదితర పరీక్షలు చేశారు. ఆస్పత్రి జనరల్ ఫిజీషియన్ చీటి కార్తిక్, ఆర్థోపెడిక్ సర్జన్ వేణుగోపాల్, గైనకాలజిస్ట్ ప్రతిష్టారావులు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆస్పత్రి హెడ్ గుర్రం కిరణ్, అపార్ట్‌మెంట్ ఉపాధ్యక్షుడు గడ్డం అజయ్‌రెడ్డి, మెంబర్స్ జనార్దన్ రెడ్డి, రఘుమోహన్, రవికాంత్, రవీందర్ రెడ్డి, గీతారెడ్డి, రామానంద్ తీర్థ, అపార్ట్‌మెంట్ నివాసితులతో పాటు ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంపాక్ట్ సర్టిఫికెట్స్ ప్రదానం

కరీంనగర్: ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు ఆన్‌లైన్ శిక్షణ పొంది ప్రతిభ కనబర్చిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఆదివారం నగరంలోని వీ-కన్వెన్షన్‌లోజరిగిన కార్యక్రమంలో ఇంపాక్ట్ పైలట్ ట్రైనర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేశారు. ఇంపాక్ట్ రీజినల్ డైరెక్టర్ కుతాడి తిరుపతి, వైస్‌ప్రెసిడెంట్ వెంకట్రావు అధ్యక్షతన నెలరోజుల పాటు 30 మందికి ఆన్‌లైన్ ద్వారా ఉపన్యాస, వ్యక్తిత్వ వికాస నైపుణ్యాల్లో శిక్షణ అందజేశారు. ప్రతిభ చూపిన 28 మందికి ఆఫ్‌లైన్ ద్వారా సర్టిఫికెట్లు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇంపాక్ట్ ప్రతినిధులు తిరుపతి, రవి, సాయిబాబు, శ్రీజ, రాజేందర్, సతీశ్, పర్శరామ్, జాహ్నవి పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్ రియాజ్‌ను కలిసిన మైనార్టీ నాయకులు



పుష్పగుచ్ఛం అందజేస్తున్న అంకూస్

జమ్మికుంట: రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా డాక్టర్ రియాజ్ హైదరాబాద్‌లో పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పట్టణానికి చెందిన ఆల్ బీసీ, మైనార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్, మైనార్టీ నాయకులు ఆదివారం కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా :
9951602933, 9951602958, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : ముండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : ప్రశాంత్ - 7331119941
టోల్ ఫ్రీ నం.: 1800 425 9899